بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 25 July 2025 (Telugu)

# వార్షిక మహాసభలు యునైటెడ్ కింగ్డమ్ సందర్భంగా సేవకులకు, అతిథులకు విలువైన ఉపదేశాలు, సూచనలు

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 25.07.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ. أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. నేడు సాయంత్రం నుండి జల్సా సాలానా (వార్షిక మహా సభలు) యునైటెడ్ కింగ్డమ్ కార్యాక్రమాలు లాంఛనంగా ప్రారంభమైతాయి. ఈ సభ చాలా ప్రాముఖ్యత గలదని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పేర్కొన్నారు. ఇందులో జమాఅత్ జ్ఞాన, ప్రవర్తనల, ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచు కార్యక్రమాలుంటాయి. అత్యధికంగా దీనిని సద్వినియోగం చేసుకొనుటకు అల్లాహ్ తఆలా పాల్గొనువారందరిని అనుగ్రహించుగాక! జల్సాలో సేవలందించు వారితో పాటు పాల్గొను సభ్యులకు ఇప్పుడు నేను కొన్ని విషయాలు చెప్పదలచితిని.

అతిథులకు సపర్యలు చేయాలని ఇస్లాంలో చాలా గట్టిగా ఆదేశించబడెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దీనిని చాలా గట్టిగా ఉపదేశించారు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అతిథికి సముచిత హక్కును ఇవ్వండి. పరిస్థితులను బట్టి కొన్ని రోజుల ఆతిథ్యమే ఈ సముచితమైన హక్కు. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఇదే ఉపదేశ ప్రభావం వలన అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ త్యాగం చేసి, తమ, తమ భార్యాపిల్లలను ఆకలితో ఉంచి, తమ హక్కును వీడి అతిథి మర్యాదలు చేసేవారు. కనుక ప్రస్తుతం ఈ రోజులలో సభా కార్యక్రమాలను వినుటకు వస్తున్న హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అతిథులకు అన్ని విధాలా సేవ చేయుట, అతిథి మర్యాదలు చేయుట ఏ విభాగంలో పని చేస్తున్నను ప్రతి సేవకుని, విధులు నిర్వహిస్తున్న వ్యక్తి లేదా ప్రతి అధికారి కర్తవ్యం. ఈ రోజులలో ప్రత్యేకంగా శ్రమ, సహనం, దుఆతో పని చేయవలెను. అతిథుల ద్వారా ఏమైనా కఠిన మాటలు వినిపించినను గొప్ప సద్గుణాలను ప్రదర్శిస్తు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు వాటిని విస్మరించండి. ఇక్కడ విభిన్న విభాగాలు ఉన్నవి. ప్రతి విభాగ అధికారి, దాని సహాయకులు తమ విధులను చిరునవ్వు, సత్ప్రవర్తనతో నిర్వహించవలెనని నేను గత ఖుత్బాలో సంక్షిప్తంగా ప్రస్తావించాను.

ఈ అంశం గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అనేక సంఘటనలు ఉన్నాయి. వారు అలైహిస్సలాం ప్రత్యేకంగా ఇట్లు సూచించేవారు. అతిథులతో ఎలా మంచిగా

వ్యవహరించవలెను. వారి అలైహిస్సలాం ఆదేశాలు, సంఘటనలు వారి అలైహిస్సలాం జీవిత చరిత్ర పుస్తకాలలో విభిన్న కోణాలలో వివిధ చోట్ల ప్రస్తావించబడ్డాయి. ఆసామ్ (రాష్ట్రం) నుండి వచ్చిన అతిథుల ఆతిథ్యానికి సంబంధించిన ఒక ప్రఖ్యాత సంఘటన గలదు. వారు అలైహిస్సలాం ఏ విధంగా వారిని గౌరవించారో తెలుస్తుంది. మనం ఈ సంఘటనను విని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం వారినెంతగా గౌరవించారని ఎంతో ఆనందిస్తాము. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అతిథులకు సేవలందించు ఉద్దేశంతో తమను తాము సమర్పించుకున్న సేవకులు, విధులు నిర్వహిస్తున్న వారందరి కొరకు ఇదొక గుణపాఠం.

ఆతిథ్యం గురించి మరొక సంఘటనను హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజియల్లాము అన్హు ఇట్లు ప్రస్తావించారు. ఒకసారి నేను లాహోర్ నుండి ఖాదియాన్‌కు చేరుకున్నాను. వారు అలైహిస్సలాం స్వయంగా తమ చేతులతు నా కొరకు భోజనం తీసుకొని వచ్చి, నన్ను చూసి ఇట్లనిరి. మీరు భోజనం చేయ్యండి, నేను మంచి నీళ్లు తీసుకొని వస్తాను. అప్పుడు దైవికంగానే నా కన్నీరు ప్రవహించెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మా నాయకులు, మార్గదర్శకులు అయినను మాకు ఇంతటి సేవలు చేస్తున్నందున మనం పరస్పరం ఎంతగా సేవలు చేసుకోవలెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇదొక ఆదర్శం. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం జీవిత చరిత్రలో అతిథి మర్యాదల గురించి ఇటువంటి చాలా సంఘటనలు మనకు లభిస్తాయి.

ప్రజలనుద్దేశించి వారు అలైహిస్సలాం ఒకమారు ఇట్లనిరి. ఏ అతిథికి బాధ కలగకూడదని నేను ఎల్లప్పుడు ఆలోచిస్తుంటాను. సాధ్యమైనంత వరకు అతిథులకు విశ్రాంతి కలిగించాలని నేను సదా నొక్కి చెప్తుంటాను. అతిథుని మనసు అద్దం వలె ఎంతో నాజూకుగా ఉంటుంది. ఏమాత్రం బాధ కలిగిలినా పగులుతుంది. మీరు దానిని రక్షించుటకు ప్రయత్నించండి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తమ విధేయతార్హులైన యజమానిని అనుసరిస్తు అతిథుల ఆతిథ్యం గురించి మన కొరకు చూపించిన ఆదర్శం, ఉపదేశం ఇది. ఒకసారి లంగర్ ఖానా (అతిథి గృహం) అధికారితో వారు అలైహిస్సలాం ఇట్లనిరి. చూడండి! అతిథులు చాలా మంది వచ్చారు. వారిలోని కొందరు మీకు తెలిసిన వారున్నారు మరికొందరు మీకు తెలియని వారున్నారు. కావున అందరిని గౌరవించదగ్గ అతిథులుగా భావిస్తు అందరికి సమానంగా అతిథి మర్యాదలు చేయండి. ఏ ప్రాంతంలో, ఏ విభాగంలో విధులు నిర్వహిస్తున్నను ప్రతి సేవకుడు అక్కడి అతిథులకు అతిథిమర్యాదల హక్కు చెల్లించుటకు శక్తి వంచన లేకుండా కృషి చేయవలెను.

టికెట్ సిద్ధం చేసే వద్ద నుండి సభా ప్రాంగణానికి చేరుకునేంత వరకు అనేక విభిన్న విభాగాలున్నాయి. ఈ సేవకులతో అతిథులకు పనులు, లవసరాలు ఉంటాయి. అక్కడ సేవకులు తమ సత్ప్రవర్తన, గొప్ప సద్గుణాలను ప్రదర్శించవలెను. భోజనం తయారీ, వడ్డించే శాఖలున్నాయి, ఈ శాఖలు కూడ ఆతిథ్య హక్కును చెల్లించవలెను. ఎందుకనగా అతిథి మర్యాదలలో ఇవి ప్రధాన భాగాలు. ఒకటి ఏమనగా అతిథులకు కుడపునిండా భోజనం వడ్డించుటకు, గౌరవంతో తినిపించుటకు ప్రయత్నించ వలెను. లంగర్ ఖానాలో పని చేసేవారు రుచికరమైన వంటాకలు చేయుటకు కృషి చేయవలెను. కొరత ఏర్పడకుండా అవసరమున్న మేరకు ఖచ్చితంంగా భోజనం అందించవలెను. పరిశుభ్రత శాఖలలో

కూడ సంపూర్ణ శ్రద్ధ చూపవలెను. పరిశుభ్రత కూడ విశ్వాసంలో ఒక భాగం. కొందరికి సరియైన అవగాహన లేనందున సభా కార్యక్రమాలను శ్రద్ధగా వినరు. క్రమశిక్షణ సేవకులు స్త్రీలలో కూడ, పురుషులలో ఎంతో మృదువు, ఆప్యాయతతో సూచించవలెను. మొత్తమ్మీద ప్రతి చోట సేవకులు ఈ రోజులలో ఉత్తమోత్తమ సద్గుణాలకు ఆదర్శంగా నిలువవలెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గొప్ప ఆశయం మేరకు మనం ప్రవర్తించుటకు కృషి చేయవలెను.

ఇలాగే అతిథులకు కూడ నేను కొన్ని విషయాలను సూచించదలచితిని. కొందరు అహ్మదియేతర అతిథులు కూడ ఇక్కడికి వస్తుంటారు. కాని ఆయా కొద్ది మంది తప్ప మిగతా అతిథులందరిలో అధికులు అహ్మదీ సభ్యులే ఉంటారు. సభా కార్యక్రమాలను వినటకు తమరు ఇక్కడికి వచ్చారు. కావున ఏర్పాట్లు మంచిగున్నవా లేవా, అతిథి మర్యాదలు మంచిగా చేశారా లేదా సేవకులు ఎలా వ్యవహరించారు అనే విషయానికి ప్రాధాన్యత ఇవ్వకండి. ఆధ్యాత్మిక ఆహారం పొందుటయే అసలు ఉద్ధేశం. తామందరు దీని కొరకే కృషి చేయవలెను. ఆతిథ్యమిచ్చేవారు అతిథి మర్యాదల హక్కును చెల్లించుటకు సాధ్యమైనంత వరకు ప్రయత్నించవలెను. వారలా చేస్తారు కూడ. కాని సేవకులలో ఏమైనా లోపాలు లేదా తప్పులు, బలహీనతలు కనిపించినచో పాల్గొంటున్న అతిథులు కూడ విస్మరించవలెను. తమరిలా చేసినచో తమరు ఏ ఉద్ధేశంతో ఇక్కడికి వచ్చారో ఆ ఉద్ధేశాన్ని పొందినవారగుదురు. దీని వలన పరస్పర వ్యవహారాలు ఇంకా మెరుగు పడును. ఇక్కడికి తాము ఏ ఉద్ధేశంతో వాచ్చము? అని అతిథులందరు గమనించవలెను. అద్భుత ప్రవర్తనలు, అల్లాహ్‌ను స్మరించడంతోనే ఆ గొప్ప ఉద్దేశం నెరవేరుతుంది.

ప్రతి అతిథి కర్తవ్యమేమనగా భోజన ప్రాంగణంలో ఆహారాన్ని వృథా చేయకూడదు. ఈ సభా రోజులలో భోజనాన్ని శుభంగా భావిస్తు అతిథులు భుజించవలెను. మనం ఆహారాన్ని వృథా చేయకుండా జాగ్రత్త పడాలని ఎల్లప్పుడు గమనించవలెను. ఈ విధంగా పనులను ముగించుకొనుటకు సేవకులకు కూడ సులభమగును. సభ లక్ష్యాన్ని మీరు పూర్తి చేయాలని, ఏ శుభాల కొరకు ఈ సభను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ప్రారంభించారో, సభ యొక్క ఆయా శుభాలను సమకూర్చుకోవాలని, వాటితో తమ సంచులను పూరించుకొనుటకు ప్రయత్నించవలెను. వారు అలైహిస్సలాం ఇట్లనిరి. చేస్తున్న ప్రతి పని అల్లాహ్ తఆలా కొరకు చేయవలెను. మాట్లాడుతున్న ప్రతి వాక్యం అల్లాహ్ తఆలా కొరకు మాట్లాడవలెను. ఈ సూత్రాన్ని ప్రతి ఒక్కరు జ్ఞప్తియందుంచుకోవలెను. తమ రోజులను దైవస్మరణలో గడపవలెనని, సభా కార్యక్రమాలను వింటూ తమ నాలుకలను దైవస్మరణలో నిమగ్నం చేయాలని గుర్తుంచుకోవలెను. తర్వాత అటు ఇటు వెల్తూ, ప్రజలను కలుస్తు, సంభాషిస్తున్న సమయంలో కూడ ధార్మిక విషయాలను మాత్రమే సంభాషించుకోవలెను, దైవస్మరణ అంశాలు చర్చించుకోవలెను. ఇలా జరిగినప్పుడు ఈ సభ ఎటువంటి వాతావరణాన్ని సృష్టించాలని నిర్వహించబడుతుందో ఆ వాతావరణం నిశ్చయంగా ఏర్పడును.

మీరు సభా కార్యక్రమాలను శ్రద్ధతో విననప్పుడు మీరిక్కడికి రావడం ఎలాంటి ప్రయోజనం కలిగించదనే ఆవేదనను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం వ్యక్తపరచిన విషయాన్ని హుజూరె అన్వర్ సూచించారు. తమను సంస్కరించుకొనుట, తమ ధార్మిక విద్యను పెంచుకొనుట, తమ ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకొనుట, తమ మిత్రులు, సోదరుల కొరకు త్యాగస్ఫూర్తిని కలిగించుకొనుట మన

ఉద్దేశమని మనం ప్రత్యేకంగా గుర్తుంచుకోవలెను. మనసులలో నున్న కోపాలను తొలగించుకొనుట కూడ ఒక చాలా పెద్ద ఉద్దేశం. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇక్కడొక మంచి వాతావరణం ఏర్పడినది. ఇందులో వేలాది మంది గుమికూడినారు, ఇది కూడ ఎలాంటి వాతావరణం అనగా ఇందులో ఒకరు మరొకరితో సోదరావంతో వ్యవహరించినప్పుడు ఆప్యాయత, అనురాగం, సోదరభావం, మర్యాదతో కూడిన ఇస్లామీ బోధన ప్రత్యేక భాగమైన వాతావరణం ఏర్పడును. దీనిని ఆచరించినప్పుడే మానవుడు అల్లాహ్ తఆలా దృష్టిలో సఫలీకృతుడై, అతని అనుగ్రహాలను పొందువాడు కావచ్చును. మన ప్రవర్తనలు ఎల్లప్పుడు గొప్పగా ఉండాలని సేవకులు, అతిథులందరు దృష్టి సారించవలెను. ప్రతి నష్టం నుండి సురక్షితంగా ఉండుటకు సదా దుఆ చేస్తుండవలెను.

సభా రోజులలో ఇరుగపొరుగు వారికి సహకరించవలెను, రహదారుల చట్టాలను పాటించవలెను, పరిశుభ్రత, పిల్లలు గల మహిళల గురించి, పార్కింగ్, గేట్లు మొదలగు ఇతర పలు విషయాల గురించి హుజూరె అన్వర్ సూచనలందించారు.

అనంతరం హుజూరె అన్వర్ ఇట్లనిరి. తామందరు సభను సద్వినియోగం చేసుకొందురు గాక! దీని అనుగ్రహాలను పొందుదురు గాక!, అల్లాహ్ తఆలా అనుగ్రహాలతో తమ సంచులను పూరించుకొని ఇక్కడి నుండి తిరిగి వెళ్లుదురు గాక! అల్లాహ్ తఆలా శుభాలకు వారసులగుతు ఇక్కడి నుండి తిరిగి వెళ్లుదురు గాక! జీవితాంతం అల్లాహ్ తఆలా మిమ్ములను, మీ సంతానాన్ని తన కరుణతో అనుగ్రహించు గాక! అహ్మదియ్య సంస్థకు ఒక లాభదాయక ఉనికిగా ప్రపంచంలో తమ జీవితం గడుపుదురు గాక! ప్రళయ దినం వరకు ఈ సంస్థ కొనుసాగును గాక!

ముగింపులో హుజూరె అన్వర్ ఇట్లనిరి. గత సంవత్సరాల తరహాలో ఈ సంవత్సరం కూడ వివిధ విభాగాల ద్వారా ప్రదర్శన శిబిరాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. ఇవి మంచి అవగాహన, జ్ఞానాన్ని పెంపొందించుటకు కారణమగును. వాటిని కూడ సందర్శించుటకు ప్రయత్నించండి. పుస్తక శిబిరంలో కూడ క్రొత్త పుస్తకాలు వచ్చినవి. అక్కడికి కూడ తప్పక వెళ్లండి.

ఖాళీ సమయాలలో బజార్లలో క్రయ విక్రయాలు మాత్రమే చేయకుండా ఈ ఆధ్యాత్మిక సంపదతో కూడ లబ్ది పొందుటకు ప్రయత్నించండి. అల్లాహ్ తఆలా అందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

---

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔